శ్రీ గుండు మల్లన్న ఆలయం ప్రారంభం

కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ అడ్‌హక్ కమిటీ సభ్యుడు కె.సి.శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ గుండు మల్లన్న ఆలయం 3 ఎకరాలలో ఎంతో అద్భుతంగా నిర్మించారు. ఈ ఆలయాన్ని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కె.సి.శేఖర్ రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ దైవకార్యం చేయాలంటే అదృష్టం ఉండాలని అన్నారు. – మెహిదీపట్నం

టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శిగా కురాడి శ్రీనివాస్

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శిగా జిల్లా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న కురాడి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీలు కురాడి శ్రీని వాస్‌కు పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, నగర శాఖ అధ్యక్షుడు కె. శ్రీకాంత్, జిల్లా శాఖ సభ్యులు కేఆర్ రాజ్‌కుమార్, కె. బాలరాజ్, ముఖీం ఖురేషి, శ్రీధర్ నాయుడు, వైదిక్ శస్త్ర, ముజీబ్, సుధాకర్‌రెడ్డి, పాషా, సత్యనారాయణ, మాజీ కార్యదర్శి దేవేందర్ పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 3

కరాటేలో అంబర్‌పేట విద్యార్థుల ప్రతిభ

వికారాబాద్‌లో జరిగిన ఆరో నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో అంబర్‌పేట, తిలక్‌నగర్‌కు చెందిన కరాటే విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. నాలుగు రాష్ట్రాల నుంచి ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొనగా తిలక్‌నగర్‌కు చెందిన అలోక్ మిశ్ర రెండు గోల్డ్ మెడల్స్, భాస్కర్ రెండు గోల్డ్ మెడల్స్, శివప్రసాద్ ఒక గోల్డ్ మెడల్ సాధించారు. మాస్టర్ కల్యాణ్‌గౌడ్ విద్యార్థులను అభినందించారు.

– అంబర్‌పేట, ఫిబ్రవరి 3

ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ఎమ్మెల్సీ కవితతో నాగేందర్‌బాబ్జి, బబ్లూసింగ్, భీష్మా తదితరులు

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

కాచిగూడ, ఫిబ్రవరి 3: తెలంగాణలో ఉప ఎన్నికలు ఎప్పుడొచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిలుపు నిచ్చారు. కాచిగూడలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో ఉప ఉన్నికలు ఇక తథ్యమేనని తేలిపోయిందని, అందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనునిత్యం ప్రజల్లో ఉండాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని ఆమె అన్నారు. రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు సంసిద్ధులై ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బబ్లూసింగ్, బీష్మాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అబిడ్స్, ఫిబ్రవరి 3 : రహీంపురా కాగజ్‌గూడ సత్తెన్న గల్లి ప్రబోధ్ గర్ల్స్ హై స్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. 1999–2000 బ్యాచ్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పాఠశాల నాటి ప్రిన్సిపాల్ సావిత్రి, ఉపాధ్యాయులు వర్ధ జ్ఞానేశ్వర్‌గౌడ్, శాంత, కె. రమాదేవి, విద్యారాణి, మల్లేశ్, జ్యోతి, కళావతి, ఉషారాణిలు పాల్గొనగా పూర్వ విద్యార్థులు ధన్‌రాజ్, సందీప్, సతీశ్, రమాదేవి, సరిత, గోపాల్‌లు పాల్గొని వారిని ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివి వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత ఒకరిని ఒకరు పలకరింపులతో ఉత్సాహంగా గడిపారు. నాటి ప్రిన్సిపాల్ సావిత్రి, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత కలుసుకుని ఉపాధ్యాయులను సన్మానించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హర్షిక, శ్రీనిధి, ఖుషిల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రబోధ్ బాలికల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

నాట్యగురువు రాఘవరాజ్ భట్‌కు తులసి సమ్మాన్ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ సి.పటేల్

రాఘవరాజ్ భట్‌కు జాతీయ తులసి సమ్మాన్ పురస్కారం

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 3 : జానపద కళలకు ప్రముఖ కథక్ నాట్యగురు రాఘవరాజ్ భట్‌కు ప్రతిష్టాత్మక తులసి సమ్మాన్ పురస్కారం లభించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం సాంస్కృతికశాఖ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి గౌరవించే జాతీయ పురస్కారం తులసి సమ్మాన్‌కు తెలుగు రాష్ట్రాలనుంచి రాఘవరాజ్ భట్‌ను ఎంపిక చేసి సోమవారం జరిగిన కార్యక్రమంలో మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ సి. పటేల్ అందజేసి ఘనంగా సత్కరించారు. తెలుగు జానపద కళాబ్రహ్మ డాక్టర్ గోపాల్‌రాజ్ భట్ వారసుడు రాఘవరాజ్ భట్ భారత్‌ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ద్వారా భారతీయ జానపద కళలను పరివ్యాప్తి చేస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో ప్రత్యేక అధికారిగా ఆయన కొనసాగుతున్నారు. కథక్, జానపద కళలకు అంకితమై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. పద్మవిభూషణ్ పండిట్ బిర్జు మహారాజ్ దగ్గర శిష్యరికం చేసి ఉత్తరాది కథక్ నృత్యాన్ని దక్షిణాది రాష్ట్రాలలో విస్తృత ప్రాచుర్యం కలిపిస్తున్నారు. ఆయన భార్య మంగళ భట్ కూడా ప్రముఖ కథక్ నాట్య గురువుగా అంతర్జాతీయ గుర్తింపును తెచ్చుకున్నారు. తన తండ్రి గోపాల్‌రాజ్ భట్‌కు ఈ పురస్కారాన్ని అంకితం అని, ఆయనకు ఇచ్చిన మాట ప్రకారం కళారంగానికి అంకితమై కళల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

బీసీల సంఖ్యను తక్కువగా చూపించి హక్కులు హరించే కుట్ర

- అర్బన్ ఏరియాల్లో అసలు సర్వే నే నిర్వహించని వైనం
- బీసీల రాజకీయ, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీయడానికి కాంగ్రెస్ పన్నాగం
- గతంలో 10శాతంలోపు ఉన్న ఓసీలు 15.79 అయినప్పుడు,
- 54శాతం ఉన్న బీసీలు ప్రస్తుతం పెరగాల్సింది పోయి ఎలా తగ్గారు
- సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడుతనానికి ఇది నిదర్శనం
- దీనిని ఎట్టిపరిస్థితేల్లో అంగీకరించే ప్రసక్తేలేదు
- జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ, ఫిబ్రవరి 3: తెలంగాణలోని బీసీల జనాభా సంఖ్యను తక్కువగా చూపించి, బీసీల రాజకీయ హక్కులు, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ధ్వజమెత్తారు. సోమవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో బీసీ సంఘాలు, కుల సంఘాలతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గుజ్జ సత్యం హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కులగణన సర్వే తప్పుల తడకగా మారిందని, బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. 2011 సంవత్సర లెక్కల ప్రకారం ప్రస్తుతం బీసీ జనాభాను కోటి 64 లక్షలకు తగ్గించి చూపించి ప్రభుత్వం గణాంకాల్లో గారడి చేసిందని ఆరోపించారు. అర్బన్ ఏరియాల్లో అసలు సర్వే ఊసెత్తని కాలనీలు అనేకం ఉన్నాయని, అదే విధంగా రూరల్ ఏరియాల్లో సర్వే పూర్తి కాలేదని ఆయన ఆరోపించారు. విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసుల లెక్కలు తీయలేదని పేర్కొన్నారు. గతంలో ఓసీల జనాభా 10 శాతంలోపే అని చెబుతుండగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కాపాడుకొనేందుకు ప్రస్తుతం 15.79 శాతం చూపించిందని, 10 శాతం ఉన్న ఓసీల జనాభా పెరినప్పుడు, 54 శాతం ఉన్న బీసీలు పెరగకుండా ఎలా తగ్గారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సర్వే గుట్టు విప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీలం వెంకటేశ్, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్‌నేత, సూర్యనారాయణ, ఆర్యా, జయంతిగౌడ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాల ఏర్పాటు

బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాలలో సోమవారం కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, సురేశ్ తదితరులు జీహెచ్ఎంసీ సూపర్ వైజర్ మన్సూర్, సిబ్బంది రవీందర్, సురేశ్, సుమన్‌లతో కలిసి వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. – అంబర్‌పేట

సామూహిక అక్షరాభ్యాసం

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లోని గొల్లబస్తీలో ఉన్న సరస్వతీ శిశు మందిర్‌లో సోమవారం వసంత పంచమిని పురస్కరించుకుని సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు వినేష్ సింగ్, ఇంద్రసేనా రెడ్డి, శ్రీకాంత్, రవికాంత్ తివారి తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 3

జియాగూడలో..

చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జియాగూడ శ్లోకాది స్కూల్‌లో సరస్వతి దేవి అమ్మవారికి కుంకుమార్చన అభిషేకం, అఖండ హారతి తదితర పూజలు నిర్వహించారు. అక్షరాభ్యాస కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన తల్లిదండ్రులు, చిన్నారులను ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ అక్షరభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్షరభ్యాసం ఆనంతరం చిన్నారులకు బ్యాగులను పంపిణీ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ అమితా చరణ్ పాల్గొన్నారు.

– జియాగూడ, ఫిబ్రవరి 3

అలరించిన వనజ ఉదయ్ నృత్య అకాడమీ నృత్యప్రదర్శన

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో డాక్టర్ వనజ ఉదయ్ నృత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సాంప్రదాయ దుస్తులు ధరించి కళాకారులు నృత్యాలు చేసి సందర్శకులను అబ్బుర పరిచారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ సొసైటీ కల్చరల్ ప్రోగ్రామ్స్ కమిటీ కన్వీనర్ ముఖ్లిర్ హైదర్, క్లబ్ కన్వీనర్ ఏనగుల రాజేందర్ కుమార్ విచ్చేసి కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్లిర్ హైదర్ మాట్లాడుతూ నుమాయిష్ సందర్శనకు వచ్చే కళాకారులను అలరించేందుకు గాను ప్రతి నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

– (అబిడ్స్, ఫిబ్రవరి 3)

దశరథ్‌రెడ్డి మరణం, రెడ్డిజన సంఘానికి తీరని లోటు

దశరథ్‌రెడ్డి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న రెడ్డి జన సంఘం అధ్యక్షుడు వేమిరెడ్డి నర్సింహారెడ్డి తదితరులు

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 3 : ప్రొఫెసర్ కంచర్ల దశరథ్‌రెడ్డి మరణం, రెడ్డి జన సంఘానికి తీరని లోటని సంఘం(అబిడ్స్) అధ్యక్షుడు వేమిరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం రెడ్డి జన సంఘం ఆధ్వర్యంలో అబిడ్స్‌లోని రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి బాలుర వసతి గృహంలో స్వర్గీయ ప్రొఫెసర్ కంచర్ల దశరథ్‌రెడ్డి సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన, సంఘం ముఖ్య కార్యదర్శి కె.పాండురంగారెడ్డి, ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు వెంకట్ రంగారెడ్డిలతో కలిసి ధశరథ్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. సంఘం సభ్యులు ఎస్. జైపాల్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, మట్టా రెడ్డి, జి. కృష్ణారెడ్డి, మాజీ రెడ్డి జన సంఘం అధ్యక్షుడు వి. సంజీవరెడ్డి, కార్యదర్శి బి. మధుసూదన్‌రెడ్డి, మాజీ తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్, పి. స్వరూపారాణి, ఎ. సుకన్యారెడ్డి, పుష్పలత తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

వేర్వేరు ఘటనల్లో రైలు ఢీకొని ఇద్దరు మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 3: పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. మైలార్‌దేవుపల్లి ప్రాంతానికి చెందిన భీంరావ్(49) ప్రైవేటు ఉద్యోగి. ఆదివారం రాత్రి బుద్వేల్–ఫలక్‌నుమా రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాల పక్కన వెళ్తుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నటు తెలిపారు.

మరో ఘటనలో..

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. వట్టేపల్లి ప్రాంతానికి చెందిన మహ్మద్ రహీం(35) కూరగాయల వ్యాపారి. సోమవారం బుద్వేల్–ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ మధ్య పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా..జైలు శిక్ష..

కాచిగూడ, ఫిబ్రవరి 3: మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు కోర్టు జరిమానా, జైలు శిక్షను విధించింది. కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల కాచిగూడ, బర్కత్‌పుర తదితర ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 18 మందిపై కేసులు నమోదు చేశారు. సోమవారం నాంపల్లి 7వ జేఎఫ్ఎంసీ కోర్టులో హాజరుపరుచగా 15 మందికి రూ.2,100ల జరిమానా, ము గ్గురు వ్యక్తులకు 4 రోజులు జైలు శిక్షను న్యాయమూర్తి విధించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలను నడిపితే జైలు శిక్ష, జరిమానాతోపాటు లైసెన్స్‌కూడా రద్దవుతుందని అన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి తెలంగాణ యువతి మండలి సమీపంలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10 మంది ద్విచక్ర వాహనదారులు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మందుబాబులు ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగించకుండా వాహనాలు నడుపాలని ఆయన సూచించారు.

బీసీల రిజర్వేషన్లు 44శాతానికి పెంచాలి

అభివాదం చేస్తున్న నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్ నారగోని

రవీంద్రభారతి, ఫిబ్రవరి 3 : గతంలో బీసీల జనాభా లెక్కలు లేనందువల్ల మురళీధర్‌రావు నివేదిక ప్రకారం 44 శాతం రిజర్వేషన్లు పెంచలేదని, ఇప్పుడు బీసీల కులగణన నివేదిక వచ్చినందున బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 25 శాతం నుంచి 44 శాతంకు పెంచుతూ జీవోను జారీ చేయాలని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్ నారగోని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీజీఆర్ నారగోని మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం పెంచుతూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే ఉపయోగం లేదని, ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిదే అని, ఈ రెండు అంశాలపైన అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలన్నారు. దానితోపాటుగా జీవో జారీ చేయాలన్నారు. రాష్ట్రంలో 6 మంత్రి పదవులు బీసీలకు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ 70 శాతం పైగా ఉన్న బీసీ మహిళలకు, మైనార్టీలకు ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆయన ధ్వజమెత్తారు. రాజ్యాంగం ప్రకారం బీసీ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని, అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించకుండా రాజ్యాంగాన్ని ఉల్లంగించిన కాంగ్రెస్ పార్టీ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతామన్నారు. అగ్రకుల పార్టీల రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని నారగోని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.బి. శ్రీధర్, జేఎల్ అశ్వీరాం, ఎం.బి. గోపి తదితరులు పాల్గొన్నారు.

కవన కుసుమాలు పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, ఫిబ్రవరి3 : భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన డాక్టర్ అన్నమరాజు సుమాల్య రచించిన కవన కుసుమాలు పుస్తకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. వైరాగ్యం ప్రభాకర్ సభా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి వక్తలుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత డా.కాంచనపల్లి గోవర్ధన్‌రాజు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి కవన కుసుమాలు పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కాంచనపల్లి గోవర్ధన్‌రాజు మాట్లాడుతూ.. కుటుంబ వ్యవస్థ విలువలు, మానవ సంబంధాల మధురాలను స్మరిస్తూ కవితా కుసుమాలతో కూర్చిన కవితా సంపుటి కవన కుసుమాలని అన్నారు. పండిత వంశాన్ని వారసత్వంగా పుణికి పుచ్చుకున్న అన్నమరాజు సుమాల్య చక్కని కవిత్వం అందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కవి గంప ఉమాపతి, పద్మభూషి రాధశ్రీ, చౌడూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ గణిత విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్. కిషన్, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ కె.ఎల్. వసుంధర

బోధకుల అభివృద్ధి కార్యక్రమం ప్రారంభం

అబిడ్స్, ఫిబ్రవరి 3 : స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో బోధకుల అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ కార్యక్రమంలో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ గణిత విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్. కిషన్ పాల్గొని ప్రసంగించారు. క్వాంటం మెకానిక్స్ సూత్రాలను ఉపయోగించి గణనాత్మక పరిష్కారాలను అందిస్తుందన్నారు. విజ్ఞాన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి.అనూరాధ మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్‌లో గణిత శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రసాద్ లంక మాట్లాడుతూ.. అన్ని శాస్త్రాలు అభివృద్ధి అయ్యేందుకు గణిత శాస్త్రం ఎంతో సహకరించిందన్నారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కె. కృష్ణారావు, మేనేజ్‌మెంట్ సభ్యులు టి . రాకేశ్‌రెడ్డి, ఆర్.ప్రదీప్ రెడ్డి, కళాశాల డీన్ వినయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ బాడీబిల్డింగ్‌లో కానిస్టేబుల్‌కు గోల్డ్ మెడల్

తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ బాడీబిల్డింగ్ 90 కేజీల విభాగంలో నగరంలోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న డి.ఎ. కుమార్ బంగారు పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా కుమార్‌ను సెంట్రల్ జోన్ డీసీపీ అకాంక్ష్ యాదవ్, సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్, సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ అభినందించారు. ఇప్పటి వరకు రాష్ట్ర, జాతీయ స్థాయి బాడీబిల్డింగ్ పోటీలలో 13 పతకాలు సాధించానని కుమార్ తెలిపారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 3

తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

ప్రజలకు వేసవి కాలంలో మంచినీటి సమస్యలు లేకుండా జలమండలి అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం గోల్కొండ, టోలిచౌకి, నానల్‌నగర్ డివిజన్‌ల ప్రజలు ఎమ్మెల్యేను కలిసి మంచినీటి సమస్యలపై ఫిర్యాదులు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే జలమండలి అధికారులతో సమావేశం నిర్వహించి నీటి సమస్యలు లేకుండా చూస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 3

సమస్యల పరిష్కారానికి కృషి

కాచిగూడ, ఫిబ్రవరి 3: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. డివిజన్‌లోని సూరజ్‌నగర్, బండల్‌బస్తీ తదితర బస్తీలలో సోమవారం జలమండలి డీజీఎం కృష్ణ, ఏఈతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించి డ్రైనేజీ సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లోని డ్రైనేజీ సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. కన్నె రమేశ్‌యాదవ్, భీంరాజ్, రాము, రవియాదవ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఉమాయాదవ్, జలమండలి అధికారులు తదితరులు

బీసీ రిజర్వేషన్‌ల పెంపును స్వాగతిస్తాం

శ్రీకాంత్ గౌడ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్

అబిడ్స్, ఫిబ్రవరి 3 : బీసీ కుల గణన నేపథ్యంలో బీసీ రిజర్వేషన్‌లు 42 శాతానిక